నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

రంగారెడ్డి

గురువారం 19 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 19, 2023
RANGAREDDY

## మళ్లీ కారు గుర్తుకే ఓటు వేస్తాం

ఆసరా పింఛన్లను రూ.2016 నుంచి 5016 పెంచుతామని సీఎం కేసీఆర్ చెప్పడం గొప్ప విషయం. మాకు పెద్ద మొత్తంలో పింఛన్లు వస్తున్నాయి కాబట్టే గౌరవంతో తలెత్తుకొని బతుక గలుగుతున్నాం. పింఛన్లు ఎంత పెరిగితే అంత గౌరవం పెరుగుతుంది. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాతే భారీగా పింఛన్లు అందుకొని ఒకరిపై ఆధారపడకుండా జీవిస్తున్నాం. మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం.

-పెండ్యాల లక్ష్మమ్మ, కొత్తూరు మున్సిపాలిటీ

మన కోసం మ్యానిఫెస్టో



# గులాబీ జోరు



ఇబ్రహీంపట్నం : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ప్రచారాన్ని హోరెత్తిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు**

**సమావేశాలు, సభలు, భారీ ర్యాలీల నిర్వహణ**

**అడుగడుగునా ప్రజల నీరాజనం.. కారు గుర్తుకే మా ఓటు అంటూ నినాదాలు..**

**బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు..**

**బీఆర్ఎస్ అభ్యర్థులు** ప్రచారంలో దూసుకుపోతున్నారు. భారీ ర్యాలీలు, కార్యకర్తలు, నాయకులతో సమావేశాలు, సభలు నిర్వహిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. స్థానికంగానే ఉంటూ పల్లె, పట్టణం అనే తేడా లేకుండా తిరుగుతున్నారు. గడప గడపకూ వెళ్తూ ఓటర్లతో మమేకమవుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బీఆర్ఎస్ సర్కారు తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. అభ్యర్థులకు ప్రజలు హారతులిచ్చి ఘనస్వాగతం పలుకుతున్నారు. బీఆర్ఎస్ మద్దతుగా మహిళలు బోనాలు, బతుకమ్మలతో ప్రచారంలో పాల్గొంటున్నారు. అడుగడుగునా జనం ఎదురొచ్చి 'మా ఓటు.. కారుగుర్తుకేనంటూ' హామీ ఇస్తున్నారు. ఆయా ప్రాంతాలకు వెళ్లిన ఎమ్మెల్యేల సమక్షంలో స్థానిక కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న బీఆర్ఎస్ వెంటే ఉంటూ మరోసారి గెలిపించుకుంటామని పలువురు బీఆర్ఎస్‌లో చేరినవారు శపథం చేస్తున్నారు.

-న్యూస్ నెట్‌వర్క్, (నమస్తే తెలంగాణ)



షాద్‌నగర్ మున్సిపాలిటీ చటాన్‌పల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్



తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లిలో మాట్లాడుతున్న మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ గుప్తా



సెంటర్ స్ప్రెడ్‌లో..

# కొండంత ఆసరా

**ఆపన్నులను ఆదుకుంటున్న సర్కారు పింఛన్లు**

**సీఎం కేసీఆర్ పాలనలో భారీగా పెరిగిన పింఛన్లు**

**మరోసారి పెంచుతామని మ్యానిఫెస్టోలో వెల్లడి**

**ఆసరా పింఛన్లు రూ.5016, దివ్యాంగులకు రూ.6016 వరకు పెంపునకు హామీ**

**వెల్లువెత్తుతున్న హర్షం.. మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటామంటున్న లబ్ధిదారులు**

సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టోకు ప్రజలు ఫిదా అవుతున్నారు. అన్ని వర్గాలకు పెద్దపీట వేయడంపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా అసహాయకులకు ఆసరాగా నిలుస్తున్న పింఛన్లను మరోసారి పెంచుతామని ప్రకటిస్తూ మ్యానిఫెస్టోలో చేర్చడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ఇప్పటికే పలుమార్లు పింఛన్లను పెంచిన కేసీఆర్.. మరోసారి పెద్ద మనస్సు చేసుకోవడాన్ని కొనియాడుతున్నారు. ఆయా రకాల పింఛన్లను రూ.5016లకు, దివ్యాంగుల పింఛన్‌ను రూ.6016 వరకు పెంచుతామని హామీనివ్వడంపై ప్రజలు జేజేలు పలుకుతున్నారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటామని చెబుతున్నారు.

-రంగారెడ్డి, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ)

# సమగ్రాభివృద్ధి కోసం.. స్వచ్ఛందంగా..

**బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు..** 8



మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ చేరిన తుక్కుగూడ బీజేపీ నాయకులు